సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 03, మార్చి 2024 పేజీలు - 8

# మర్రు గ్రీష్మికా రావుకు పలువురు అభినందనలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన మర్రు హరగోపాల్ రావు-పల్లవి కూతురు మర్రు గ్రిష్మికా రావు ఇంటర్నేషనల్ స్థాయిలో ఖేలో ఇండియా బ్రోంజ్ కిక్ బాక్సింగ్ లీగ్ మ్యాచ్ ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో మర్రు గ్రీష్మిక రావు విజయం సాధించి సత్తా చాటారు. గోల్డ్ మెడల్, రెండు బ్రోనుజ్, (సిల్వర్)మెడల్స్‌ను శనివారం అందుకున్నారు. గ్రిష్మికా రావుకి తీదేడు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్. జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

## మహిళా భద్రతకు ప్రథమ ప్రాధాన్యం

## బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు

## రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్



బీబీనగర్, మేజర్,న్యూస్ః శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళ్లలా కృషి చేస్తుందని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి అన్నారు.శనివారం మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సీపీ సందర్శించి,పోలీసు సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్బంగా రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని,ప్రజలతో మమేకమై పని చేయాలని అన్నారు.బాధితులు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా స్వేచ్ఛ వాతావరణం కల్పించాలని సూచించారు.ముఖ్యంగా మహిళల భద్రత కోసం పెద్ద పీట వేసి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు,వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.పిల్లల చేతిలో హింసను,నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్‌కు గాని,సంబంధిత అధికారులకు గాని ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు.అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రాజేష్ చంద్ర,భువనగిరి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి,సీఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్సై రమేష్,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జీరో బిల్లు వచ్చేసింది...!

## గ్యారెంటీలకు షరతులు వర్తిస్తాయి


## అర్హులైన వినియోగదారులకు జీరో బిల్లు

## రేషన్‌కార్డ్ లింకుతో గృహజ్యోతి

## ఫ్రీ కరెంట్ ఒక్క సర్వీసుకే పరిమితం

## గత ఏడాది వాడకానికే పథకం వర్తింపు

**నల్గొండ జిల్లా బ్యూరో**





కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం గృహజ్యోతి పథకం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలోనే గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల కన్నా తక్కువ విద్యుత్ వినియోగించిన వినియోగదారులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంలో భాగంగా జీరో బిల్లు నల్గొండలో ప్రారంభమైంది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య పరిమితిపెంపు, అమలు కాగా తాజాగా గృహజ్యోతి గ్యాస్ పథకాన్ని ప్రారంభించారు. రూపాయలు 500లకే గ్యాస్ సిలిండర్ కూడా ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను షరతులు వర్తిస్తాయని, మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. తాజాగా మరో రెండు గ్యారెంటీల అమలుకు మార్గదర్శ కాలను జారీ చేసిందని తెలుస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కో గ్యారెంటీల అమలుపై దృష్టి సారించింది. మహాలక్ష్మీ గ్యారెంటీ పథకం కింద మహిళలకు 2500 రూపాయలు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. అయితే మహిళలకు రూపాయలు 2500 ఆర్థిక సహాయం అమలు కావలసి ఉంది. అయితే రూపాయలు 500 కే గ్యాస్ పథకం ఇప్పుడిప్పుడే ప్రయోజనం చేకూరే అవకాశం కనిపిస్తుంది. గ్యాస్ పథకం కూడా తెల్లరేషన్ కార్డు కలిగిన వారే ఈ పథకానికి అర్హులని తెలుస్తుంది. అయితే వినియోగ దారుడు గ్యాస్ సిలిండర్‌కు మొత్తం డబ్బులు చెల్లించి పొందాల్సి ఉంటుంది. ఆ తరువాత రాయితీ డబ్బులను బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తామని ప్రభుత్వం తెలిపింది. అయితే గత రెండు, మూడు సంవత్సరాలుగా వినియోగదారులు ఎన్ని సిలిండర్లు వాడారో దాని సబ్సిడి ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. ఉదాహరణకు 10 సిలిండర్లు వాడితే 6 సిలిండర్లకు మాత్రమే సబ్సిడి వర్తించనున్నట్లు షరతులు విధించే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతం గ్యాస్ ధర 1140 రూపాయలు ఉంటే ఈ మొత్తంలో హామీ మేరకు 500 రూపాయలను ప్రభుత్వం లబ్దిదారుడి ఖాతాలో వేయగా మిగతా డబ్బులను వినియోగదారుడు చెల్లించాల్సి ఉంటుంది. వినియోగదారులకు ఏ నెల సబ్సిడి వర్తిస్తుందన్న విషయంపై మార్గదర్శకాలు ఇంకా విడుదల కాలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఏడాదికి ఎన్ని సిలిండర్లు ఇవ్వాలి అనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఈ పథకానికి అర్హులైన వినియోగదారుడు గత రెండు, మూడు సంవత్సరాల్లో ఎన్ని సిలిండర్లను వినియోగించాడనే దాన్ని పరిగణలోకి తీసుకొని సబ్సిడి అందే అవకాశం ఉందని తెలుస్తుంది.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

– ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు

వివరాలు 8లో

# మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**భువనగిరి కలెక్టరేట్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మాజీ స్పీకర్ స్వర్గయ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి




వేడుకలను జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అయన చిత్ర పట్టానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్‌రెడ్డి,ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్‌రావు,జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణీ,కలెక్టరేట్ సూపరిండెంట్లు నాగేశ్వర చారి,పార్ధసారధి రెడ్డి,రామారావు,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**డిండి ;** మాజి శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆదర్శ రాజకియ నాయకులని వారి ఆదర్శాలను యువత ఆచరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం డిండి తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీపాదరావు జయంతి ఉత్సవాల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు ,ఆనాటి కాలంలో స్పీకర్‌గా శ్రీపాదరావు తీసుకున్న నిర్ణయాలు నేటికి ఎంతో ఆధునీయమైనవని గుర్తచేశారు. సమాజానికి, కాంగ్రేస్ పార్టికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఆర్ఐ శ్యామ్ నాయక్, ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు, యాదగిరి రావు, వెంకటేశ్వర్ రావు రాజేష్ రెడ్డి, లక్పతి నాయక్, సిపిఐ నాయకులు టి. బుచ్చిరెడ్డి మైనోద్దిన్,శైలేష్ , కార్యాలం సిబ్బంది పాల్గోన్నారు.



# నేడు వెల్లంకిలో బ్యాడ్మింటన్ కోర్టు ప్రారంభం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ బ్యాడ్మింటన్ కోర్టును బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణ దాత ఎడ్ల నరేందర్ రెడ్డి తన సొంత నిధులతో మిర్యాల రఘు తండ్రి నాగార్జున ఇంటి వద్ద నిర్మించారు. ఈ బ్యాడ్మింటన్ కోర్టును, ఆది వారం వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డిచే ప్రారంభించనున్నారు.

# బూర నర్సయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ జన్మదిన వేడుకలు భువనగిరిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, భూర నర్సయ్య గౌడ్ నుకలిసి శాలువా పూలమాలలతో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్కూరి బిక్షపతి, కోమ్ము యాదయ్య, ఏలురి రవి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, సుర్వి హరిబాబు, శశికృష్ణమాచారి, నూకల సైదులు పాల్గొన్నారు.

బీజేపీ సీనియర్ నాయకులు, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు



బూర నర్సయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గౌడ సంఘం నాయకులు గౌడ సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి, జై గౌడ రాష్ట్ర కార్యదర్శి కొండ మల్లేశం గౌడ్, శనివారం భువనగిరి యమ్.యన్.ఆర్.ఫంక్షన్ హాల్‌లో శాలువలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యమకారుడుని కోల్పోవడం బాధాకరం

## డాక్టర్ చెరుకు సుధాకర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన గడ్డం స్వామి అనే ఉద్యమకారుడు ఇటివల కాలంలో మృతి చెందడం బాధాకరమని, స్వామి మరణం తీరని లోటని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. శనివారం స్వామి సంతాప సభకు ఆయన విచ్చేసి గడ్డం స్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించి ఆనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యమకారుడు గడ్డం స్వామి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసిన వ్యక్తిని, డాక్టర్ చెరుకు సుధాకర్ కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాష్ట్ర నాయకులు ఎస్ కే చాందు, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్,సురేష్, గడ్డం ప్రదీప్ పాల్గొన్నారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డికి సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిని మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మడ్డి పెద్ద లింగయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఉప్పుల పాపయ్య, మాజీ ఎంపీపీ నూక బత్తిని జానయ్య, ఉపాధ్యక్షులు తిరగమల్ల పరమేష్, నాగయ్య, బిగ్ బాస్ లింగయ్య, సాగర్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో



నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సునీత అన్నారు.శనివారం మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఇదివరకు చేసిన పాత దరఖాస్తులలోని తప్పులను మార్పులు చేర్పులు చేయడంతో పాటు కొత్త దరఖాస్తుల స్వీకరణ కూడా స్వీకరించడం జరుగుతుందని దీనిని ప్రజలు గ్రహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎంపిఓ శశికళ, సీనియర్ అసిస్టెంట్ సంధ్య, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ఎమ్మెల్యేను కలిసిన భిక్షపతి, శివకుమార్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ తుంగతుర్తిలో జరిగినటువంటి ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ఎమ్మెల్యే మందుల శామ్యూల్‌ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని జీవో నెంబర్ 2 అడ్వకేసి పదాన్ని తొలగించాలని జీవో నెంబర్ 342 అమలు చేసి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు బెడ్ హాయ్ రెడికేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు బోయ రాములు బహుజన టీచర్స్ యూనియన్ నాయకులు ఇటికాల రవీందర్, ఎర్ర యాదగిరి, సూర్యాపేట మాజీ జిల్లా అధ్యక్షులు గడపల రామ్మోహన్, దర్శనం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరంలోని శనివారం ఎంపిడిఓ భూక్యా యాకూబ్‌నాయక్ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. ఈ వేసవి కాలంలో ఉపాధి హామీ పనులకు అత్యధికంగా కూలీలు హాజరై పనులు నాణ్యతగా కోలతల ప్రకారం చేయాలని ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్ అన్నారు. ఎంపిఓ అంజిరెడ్డి, ఏపిఓ పున్న వెంకటేశం, టిఏ, హరికృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎస్.కే, రసూల్, ఫీల్డ్ అసిస్టెంటు, మంజుల తదితరులు ఉన్నారు.

# ఓకే సారి రెండు ఉద్యోగాలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : నేటి పోటీ తత్వంలో ఒక ప్రభుత్వ ఉద్యోగమే సాధించడం కష్టమవుతున్న ఈ రోజుల్లో ఒకేసారి రెండు ప్రభుత్వం ఉద్యోగాలు సాధించి తన ప్రతిభను చాటిన యువకుడి వివరాల్లోకి వెళితే చిట్యాల మండలము ఉరుమడ్ల గ్రామానికి చెందిన చెరుకు వెంకన్న ఇటీవల కాలంలో విడుదల చేసిన గురుకుల నియామక పరీక్షా ఫలితాలలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు జూనియర్ లెక్చరర్,టీజీటీ సాధించడం జరిగింది. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో చెరుకు వెంకన్నకు తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు. వెంకన్న మాట్లాడుతూ నేను రైతు కుటుంబంలో పుట్టి చదువు పట్ల మక్కువ చూపించడంతో మా తల్లిదండ్రులు నాకు చదువు పైన ఉన్న శ్రద్ధను గుర్తించి వారు కష్టపడుతూ నన్ను పై చదువులు చదివించారు. ఈరోజు గురుకులా ఫలితాలలో ఒకే దఫా రెండు ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

# స్వామి అమ్మవారి జోడు సేవలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణం తో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 32,87,732.

# కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి పడి మృతి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సర్నేనిగూడెం గ్రామానికి చెందిన నీల నరసింహ(58) కల్లుగీయటానికి తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందారు. నర్సింహ మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. నరసింహకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాగిరి కృష్ణయ్య సందర్శించి మృతుని కుటుంబానికి తక్షణమే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, కార్యదర్శి పులి బిక్షం, మండల నాయకులు గంగాదేవి అంజయ్య, ఆకిటి శ్రీనివాస్ ఉన్నారు.

# అక్రమంగా నిలువ చేసిన 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత



నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఓ వ్యాపారి నివాసం లో అక్రమంగా నిలువ చేసిన చేసిన 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్ఐ అజయ్ కుమార్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలోని వ్యాపారి కుక్కడపు అచ్చయ్య ఇంటిని తనిఖీ చేయగా 20 క్వింటాళ్ళ బియ్యం నిలువ చేసి ఉన్నట్లు తెలిపారు. బియ్యం సాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.రేషన్ బియ్యం అమ్మకాలు కొనుగోళ్ళు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# నిత్యవసర సరుకుల పంపిణీ




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన నిమ్మన గోటి రాములమ్మ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈసందర్భంగా శనివారం రాములమ్మ కుటుంబ సభ్యులకు మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సామాజిక కార్యకర్త వేముల సైదులు, సభ్యులు నడిగోటి మల్లికా రమేష్, ఆరూరి దామోదర్, బేక్కంటి బిక్షం, కుటుంబ సభ్యులు నిమ్మనగోటి సైదులు మమత, రాములు, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 2వ రోజు ఆర్యులు పట్టణంలో ప్రదర్శన

## అధ్యక్షులు కృష్ణ రెడ్డి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ ఆర్యసమాజ సౌజన్యముతో ఆర్యప్రతినిధి సభఆధ్వర్యములో నల్లగొండ పట్టివాపై ఆర్వీ సమ్నా ప్రాంగణముం నల్లగొండ ఆర్యసమాజము స్థాము చూసి సందేహం వత్సరముత వార్షికోత్సవము, జర్విసమంజసంస్థాలలైన స్వామిజీమానంద సరస్వతి ద్విశత జన్మి జమంతి ఉత్సవాలను పురివెట రించుకొని 200వందల మజ్జిగుండాలను స్థాపించి మజుర్వేద పారాయణ మహాయజము మతము జరుగా మన్నది. ఈ సందర్భాములో స్వామితి రాందేవ్ బాబాగారు మఖ్య అతిథిగా విచ్చేసి దెవోన్నాతిలో పతంజలి ఐరమునూ ఎన్నికష్టములు వచ్చిన ఎదుర్కొనుటలో ముందు వరుసలో ఉంటుందోని చెప్పారు. భారతజాతమలో ఉన్న ప్రతి పోరుడి పూర్వజులు రామునికిను మాములే అని ఉద్ఘాటించారు. పోషర్ల ఎర్పరచి శిక్షా బోర్డులకు గోసన్నుతి దేశపంపెచిలిని నాశనము నీము చూవి- కావున దేవసంస్కృతిని కాపాబట్టి భారత శిక్షా బోర్డును స్థాపించానని చెప్పారు.. ఈశిక్షే చార్డిద్వార జి పా భారతీయల్ లో నేరమా విజ్యను నిప్పు లానని ఉద్ఘాటించారు. మునవుట ఎల్లిప్పుడు అలసత్వమును వదలి పరిశ్రమ చేసిన ఉతన్న తశిఖరములను చేరుకుంటారు. విప్పువారు? మనుషులంపేరు భృఢమైన సంతల్పముతో ముందుకు సాగాలని తెలియజేశారు..

# పల్స్ పోలియోను విజయవంతం చేయండి

## - మండల వైద్యాధికారి స్రవంతి




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నేటి నుండి ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని మండల వైద్యాధికారి స్రవంతి కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పల్స్ పోలియో గురించి శనివారం మండల విద్యాధికారి రవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించిన ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా 27 కేంద్రాల ద్వారా 2671 మంది చిన్నారులకు నేడు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓలు చంద్రశేఖర్, శ్రీనివాస్, సూపర్వైజర్లు అనంతలక్ష్మి, శ్రీలక్ష్మి, వీరమ్మ, వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని చీదెళ్ళ గ్రామంలో ఎంఎల్ హెచ్పీ మడిపడిగ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్దులు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌తో ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయురాలు సరిత, నీలావతి, నాగమణి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందచేత

## శుభ, అశుభకార్యాల్లో గ్రామస్థులకు అండగా నిలుస్తున్న దొంగరి గోపి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏ ఇంట్లో ఆడపిల్ల పెళ్లి జరిగినా రూ. పది వేల ఆర్థిక సాయం చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి చెందిన రణపంగ యేసు కుమార్తె వివాహ సందర్భంగా రూ. పదివేలను గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు శనివారం అందచేశారు. ఈ సందర్భంగా ఆడపిల్లలకు పెద్దన్నలా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేయడం పట్ల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించినా వారి కుటుంబ సభ్యులకు కూడా ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ విధంగా గ్రామస్థులకు శుభ, శుభకార్యాల్లో గోపి అండగా నిలవడం పట్ల పలువురు గోపీని అభినందించారు. ఈ కార్యక్రమంలో జూకురి గాంధీ, మామిడి చంద్రం, రణపంగ శ్రీను, సురభి నాగరాజు, మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఫైనాన్స్ అభివృద్ధి పనులను ప్రారంభించిన మండల ఎంపీపీ

హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ అనుముల మండల పరిధిలోని హజార్‌గూడెం గ్రామంలో శనివారం మండల ప్రజా పరిషత్ నుండి విడుదలైన 15వ ఫైనాన్స్ అభివృద్ధి పనులను మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం చేతుల మీదుగా పనులను ప్రారంభించడం జరిగినది. తదనంతరం గ్రామస్తులు మండల ఎంపిపిని శాలువతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ షేక్ జబిన్ జలీల్ పాష, బిఆర్ఎస్ పార్టీ మండల మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, భాస్కర్ రావు, పోషం శ్రీనివాస్, స్వామి, వెంకటరెడ్డి, వద్దిరెడ్డి వెంకట్రెడ్డి, సైదిరెడ్డి, కూన్ రెడ్డి భాస్కర్ రెడ్డి, వంశీ, అహ్మమ్మద్ హుస్సేన్, ఆర్మీ వెంకటరెడ్డి, చీమట నాగయ్య, మోదాల ఆంజనేయులు, జానపాటి భాస్కర్, శీలం రాజకుమార్, విజేందర్ రెడ్డి ,గణపతి వెంకన్న, కుంట్టి గొర్ల సతీష్, స్పెషల్ ఆఫీసర్ సరిత, పంచాయతీ కార్యదర్శి గిరి, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గ, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, విజయలక్ష్మి, ఆశ వర్కర్లు మరియు గ్రామస్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# గృహ లక్ష్మి జీరో బిల్లుల పట్ల హర్షం



హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అనేది చరిత్రలో నిలిచిపోతుందని నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజరమేశ్ యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వ ఏర్పడ్డాక అమలు చేస్తుందని తెలిపారు. గృహ జ్యోతి పథకాన్ని నల్గొండ జిల్లా అనుముల మండలం నాయుడుపాలేం గ్రామంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని రాజరమేశ్ యాదవ్. ఈ పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పాలన అందిస్తున్నారని కొనియాడారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడమే ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమావాస్, సర్దార్‌నాయక్, కిరణ్ కుమార్, మదన్ రెడ్డి, విశ్వేశ్వరరావు, స్పెషల్ ఆఫీసర్, కరెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు



గ్యారంటీలు అమలులో బాగంగా మరో రెండు పథకాలు గృహ జ్యోతి, 200 యూనిట్స్ ఉచిత కరెంట్, 500 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేసినందుకు, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ మండల నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు ఆకవరపు మధుబాబు,జెల్లా వెంకటేశం, రామిని రమేష్, సాల్వేర్ లింగం, పెద్ద బోయిన వెంకటేశం, ఎండి నసార్, కోమ్ము శేఖర్, గోలుసుల ప్రసాద్, చోల్లేటి పాండురంగ చారి, భూపతి నర్సింహ్మా, అయ్యాడపు నర్సిరెడ్డి, గర్దాసు సురేష్, కోట సుధాకర్, పల్లపు రవి, అముద లక్ష్మణ్, ఎండి బషీర్ దౌల, కృష్ణ, బైరగోని రమేష్, గంగాపురం శంకర్, బట్టే సంతోష్ కుమార్, మోటి మహేష్, ఉదయం, ఉపేందర్ పాల్గొన్నారు.



**కోదాడ టౌన్ :** గృహ లక్ష్మి జీరో బిల్లుల జారీ పట్ల 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ దాదావలి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలువుతుండడం సంతోషంగా ఉందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఉపయోగపడుతుందన్నారు.

**చివ్వెలం :** మండలంలోని ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చివ్వెంల గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో బిల్లుల ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. జీరో బిల్లు రాకపోతే 200 యూనిట్ల లోపు ఎక్కువైనా మళ్లీ ఎంపిడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. గృహజ్యోతి దరఖాస్తులను విద్యుత్ కార్యలయంలో చూపిస్తే జీరో చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌కె జాఫర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యల్క నర్సిరెడ్డి, నంద్యాల సోమిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల చిన్న, కొనతం వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, మిర్యాల మహేష్ రెడ్డి, బప్పుని అనిల్, అధికారులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణలో షీ టీమ్స్ బృందాలు

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ చందన దీప్తి






నల్గొండ జిల్లా మేజర్ న్యూస్: నల్గొండ జిల్లా షీ టీమ్ పోలీస్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైగింగ వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందకు సాగుతూ ఉన్నాయి అని జిల్లా ఎస్పీ తెలిపారు. షీ టీమ్స్ బృందాలు మహిళలకు రక్షణ కల్పించే విషయంలోనే కాక, మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ ఆప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించామని తెలిపరు.

# విద్యార్థులకు సాహిత్యాభిరుచి అందించాలి

*నల్గొండ జిల్లా బ్యూరో*



విద్యార్థులు చిన్నప్పటి నుండే సాహిత్యాభిరుచిని పెంపొందించుకోవాలని ప్రముఖ రచయిత, బాలసాహితేవేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సూచించారు. శనివారం నాడు తాను రాసిన బహుమతి, బంతిపూలు, మొలకలు మొదలగు బాల సాహిత్య కథల పుస్తకాలను ఉచితంగా కంచనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా రచయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బాలలు పాఠశాల స్థాయి నుండే గ్రంథాలయం రీడింగ్ పిరయడ్‌లో కథల పుస్తకాలు చదవడం వల్ల నైతిక విలువలు పెంపొందించుకోవడమే కాకుండా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, పొతరాజు వెంకన్న, ఎండి అసిఫ్ అలీ, యెన్న సత్తిరెడ్డి, ఏర్పుల జానయ్య, విమల, కోమటిరెడ్డి అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దంపతుల ఇద్దరికి ఒకే సారి ప్రభుత్వ ఉద్యోగాలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లోని శ్రీరంగాపురం కు చెందిన కందిమళ్ళ రవి తేజాస్వీ ని దంపతులు గురుకుల నియామాకాల ఫలితాల్లో పీజీటీ,టీజీటీ,జెఎల్ ,పీడీ పోస్టులు సాధించి ఆదర్శంగా నిలిచారు. దంపతులు ఇద్దరు ఒకే సారి నాలుగు ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్థులు అభినందించారు. ఓయూ లో ఎమ్మెస్సీ,బిఈడీ పూర్తి చేసిన దంపతులు ప్రణాళికా యుతంగా గురుకుల నియామాకాల పరీక్షలకు సిద్ధం అయి విజయం సాధించారు.



# ఆరుకు చేరిన మిరప కూలీల మృతుల సంఖ్య

## మృత్యువుతో పోరాడి మృతి చెందిన సోమపంగు లక్ష్మీ



మునగాల,మేజర్‌న్యూస్:మోతె శివార్ల లో ఆటో ప్రమాదం లో మృతుల సంఖ్య ఆరు కు చేరింది. ప్రమాదం లో తీవ్రంగా గాయ పడిన సోమపంగు లక్ష్మీ ని హైద్రాబాద్ కు చికిత్స నిమిత్తం తరలించారు. కాగా మూడు రోజులు మృత్యువు తో పోరాడి సోమపంగు లక్ష్మీ మృతి చెందింది. రేపాల గ్రామానికి చెందిన లక్ష్మీ వివాహం అయినప్పటి కి భర్త తో వివాదాల కారణంగా కూలీ నాలి చేస్తూ రేపాల లో తల్లి దండ్రులతో ఉంటుంది. కాగా లక్ష్మీ మృతి చెందడం పట్ల తల్లి దండ్రులు కణ్నిరు మున్నీరు అయ్యారు.

# ఎంపీటీసీ నుండి ఉపాధ్యాయురాలిగా



మునగాల, మేజర్‌న్యూస్:మండలంలోని ముకుందా పురం ఎంపీటీసీ నూకమళ్ళ ఇందిరా రామ కృష్ణ గురు కుల నియామాక ఫలితాల్లో టీజీటీ గా ఉద్యోగం సాధించింది. రాజకీయాల్లో ఉన్నా ఇందిరా చదువు పై ఆక్తి తో భర్త రామ కృష్ణ సహాకారం తో ఒపెన్ డిగ్రీ పూర్తి చేసి రెగ్యులర్ గా బీఈడీ పూర్తి చేసింది. ఈ సంధర్బంగా ఇందిర ను గ్రామస్థులు బందువులు అభినందించారు.

## 800,1500,5000 మీటర్ల పరుగు పందెంలో

# క్యాంస పతకాలు సాధించిన అంబోజు అనిల్ కుమార్



భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ 45 సంవత్సరాల విభాగంలొ 4 మేడల్స్ సాధించినారని జిల్లా క్రీడల మరియు యువజన శాఖ అధికారి కె.ధనంజనేయులు తెల్పారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఈనెల 22 నుంచి 25 వరకు థాయ్‌లాండ్ దేశంలో జరుగుతున్న 28వ ఏసియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ -2024కు ఎంపిక అయినట్లు తెల్పారు. ఈ సందర్బంగా తన చాంబర్‌లో ఘనంగా సన్మానించారు. గతంలో కూడ ఆషియన్ మాస్టర్ సౌత్ కొరియా 3000మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్,800 మీటర్ల విభాగంలో బ్రాంజ్ మోడల్ సాధించినారని తెల్పారు. రాబోయో రోజులలో మరిన్ని మంచి పతకాలను సాధించాలని కోరారు. వీరిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు రావాలని కోరారు.

# ఆలయానికి రూ. 20,116 అందజేసిన ఎంపీటీసీ

భువనగిరిరూరల్ మేజర్‌న్యూస్:మండల పరిదిలోని పెంచికల్ పహడ్ గ్రామములో జరుగుతున్న శ్రీ సోమనాదేశ్వర స్వామి(శివాలయం)నిర్మాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎంపీటీసీ పాశం శివానాధ్ హజరై పాల్గోని పూజలు నిర్వహించి,తన వంతుగా 20,116 రూపాయాలను అందించారు. ఈ సందర్బంగా ఆలయ కమీటి సభ్యులు పాశం శివానంధ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి సభ్యులు కొమిరెల్లి వెంకట్‌రెడ్డి, ఐలయ్య, అమర్నాధ్, భూములు, నర్సింహ, మల్లిఖార్జున్,నర్సింగ్‌రావు తదితరులు పాల్గోన్నారు.




# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



చివ్వెంల మేజర్ న్యూస్ : శనివారం మధ్యాహ్నాం సూర్యాపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వాటి వివరాలను తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డిని అడుగగా మొత్తం 322 పెండింగ్ ఫైల్స్ ఉన్నావని తెలిపారు. ధరణీ దరఖాస్తులన్నీ మార్చి 6వ తారీఖు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పరిష్కరించబడిన దరణి దరఖాస్తుల వివరాలు అట్టి రైతుకు మెసెజ్ వెళుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర పరిశీలనలో తహసిల్దారులు, అధికారులు అడిగిన ధృవపత్రాలను రైతులు చూపించాలని ప్రజలు అధికారులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

# నందగుట్ట కాలనీ ప్రజలకు మంచి నీరు అందిస్తున్న కౌన్సిలర్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 8వ వార్డులోని నందగుట్ట కాలనీ ప్రజలకు, వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి మున్సిపాల్ వాటర్ ట్యాంకర్‌తో నీరు అందించడం జరిగినది. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాటలాడుతు వేసవి మొదలు కావడంతో తన వార్డులోని ఏ కాలనీలోని ప్రజలకు మంచి నీటి ఎద్దడిలేకెండ తాను మున్సిపాల్ వాటర్ ట్యాంకర్‌తో నీటిని అందించడం జరుగుతుందని తెల్పారు. ప్రజలేవరు నీటి సమస్యతో భాదపడవద్దు అని తెల్పారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ సిబ్బంది కడారి పర్వతాలు తదితరులు పాల్గోన్నారు.


# “ఆరు గ్యారంటి” పధకాలను కాంగ్రేస్ చేస్తుంది

## – గుర్రాల శ్రీనివాస్

భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : ఇటివల ఎన్నికల ముందు కాంగ్రేస్ పార్టీ తన మేనిఫేస్టోలో “ఆరు గ్యారంటి”పధకాలను అమలు చేస్తామని చెప్పి,అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తుందని అందులో భాగంగా ఉచిత కరెంట్(200యూనిట్లు)లోపు వారికి ఇస్తున్నట్టు భువనగిరి కాంగ్రేస్ నాయకులు గుర్రాల శ్రీనివాస్ తెల్పారు. అందులో భాగంగా శనివారం భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్‌లో గృహజ్యోతి 200 యూనిట్లు లబ్దిదారులకు కరెంట్ బిల్లులను అందజేసారు. ఈ సందర్బగా మాటలాడుతు పేదల పార్టీ కాంగ్రేస్ పార్టీ అని,ఇచ్చిన హమీలను అమలు చేయడంలో కాంగ్రేస్ పార్టీ ముందుందని తెల్పారు. అదేవిదంగా రాబోయో ఎంపీ ఎలక్షన్‌లో కూడ కాంగ్రేస్ పార్టీ అభ్యర్దిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో యాట నాగరాజు,గుర్రాల సంతోష్,మహేష్, నర్సింహ, ఆనంద్,బాలయ్య,మంగమ్మ,లక్ష్మి తదితరులు పాల్గోన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ఃవడాయిగూడెం గ్రామ కాంగ్రేస్ పార్టీ శాఖ సీనియర్ నాయకులు శెట్టి యాదగిరి యాదవ్ అన్న కుమారిడి వివాహనికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు పాల్గోన్నారు. అదేవిదంగా ఈ వివాహనికి భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్,చిన్నం శ్రీనివాస్,చుక్క స్వామి,పిట్టల వెంకటేశ్, పోకల రాజశేఖర్ తదితరలు పాల్గోన్నారు.

# అబివృద్ధి పనులు చేయడం కాంగ్రేస్ పార్టీ నైజం

## – ఎమ్మెల్యే మందుల సామేల్



అడ్డగూడూరు మేజర్‌న్యూస్ఃపేదలకు అండగా ఉండడమే కాంగ్రేస్ పార్టీ ధ్యేయం అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హమీల మేరకు శనివారం అడ్డగూడూరు మండలంలో పలు అబివృద్ధి పనులకు శంకుస్దాపనలు చేసారు. ఈ సందర్బంగా మాటలాడుతు కాంగ్రేస్ పాలనలోనే ప్రజలు అన్ని విధాలుగా అబివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని తెల్పారు. గత పాలనలో హమీలే తప్ప,అబివృద్ధి జరగలేదని తెల్పారు. ఈ కార్యక్రమములో బాలెంల జీవన్,పయ్యావుల సాయి తదితరులు పాల్గోన్నారు.

# “సేవా హెల్పింగ్ హ్యాండ్స్”ఫౌండేషన్ ఆద్వర్యంలో పెళ్ళి బాసన్లు పంపిణీ

## – బుషపాక శివకుమార్

భువనగిరి మేజర్‌న్యూస్ః“సేవా హెల్పింగ్ హ్యాండ్”ఫౌండేషన్ ఆద్వర్యంలో నేటికి అనేక రకాల సేవా కార్యక్రమాలను పేదలకు అందించినారు. అందులో భాగంగా శనివారం ఆశ్రమములో ఉండే అనాధ పిల్లల పెండ్లీలకు కూడ తమ వంతుగా సేవ చేయడం జరుగుతుందని వ్యవస్దాపక అధ్యక్షులు బుషపాక శివకుమార్ తెల్పారు. శనివారం బుషపాక శ్రావణి జ్ఞాపకార్దం బాసన్లును అందించారు. వీరి చేస్తున్న సేవా కార్యక్రమములకు వీరి ఘనంగా సన్మానించారు.



# నెహ్రూ యువ కేంద్రం నల్గొండ, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైకాలజీ పై అవగాహన



దేవరకొండ మేజర్ న్యూస్ : స్దానిక ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ నందు శనివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, డాక్టర్ లక్ష్మణ్, సైకాలజిస్ట్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి, ఆర్‌సివో లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ సింగ్, నెహ్రూ యువకేంద్రం అధికారి బి ప్రవీణ్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి, సిబ్బంది, విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానసిక శాస్త్రం సైకాలజీ సాహిత్య పరంగా మనోవిజా నము శాస్త్రము లేదా మానసిక శాస్త్రం లేదా మనోధర్మ శాస్త్రము అని అంటారన్నారు. విద్యార్థుల మనోధైర్యం కోల్పోవద్దని, వేనినైనా ఎదుర్కునే విధంగా మానసికంగా తయారై ఉండాలని, చిన్న చిన్న విషయాలకు ఇబ్బంది పడకూడదని, మానసిక ధైర్యం ఉంటే ఏదైనా సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంకె నాయక్, ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, ఉమా మహేష్, తాళ్ల సురేష్, రాక్‌స్టార్ రమేష్, డాన్స్‌మాస్టర్ జగన్, విద్యార్థులు క్రీడా కారులు. తదతరులు పాల్గొన్నారు.

# శునకాలతో బెంబేలెత్తుతున్న లక్ష్మీపురం కాలనీ వాసులు

## కుక్కలంటేనే హడలుతున్న మహిళలు, చిన్నారులు సమస్య పరిష్కరించాలని ప్రజల వినతి



కోదాడ, మేజర్ న్యూస్ : శునకాల బెడదతో లక్ష్మీపురం కాలనీ వాసులు బెంబేలెత్తు తున్నారు. వీధి శునకాలు మహిళలు, చిన్నారులు, వృద్ధులను వెంటపడి మరీ దాడులు చేస్తున్నాయి. శునకాల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. మునిసిపల్ అధికారులు కుక్కలు, కోతుల బెడద కోసం రూ.6 లక్షలు ఖర్చు పెట్టినట్లు రికార్డులు చూపుతున్నాయని, మరి ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. మునిసిపల్ అధికారుల వైఫల్యం కారణంగా తాము ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కాలనీలో కుక్కల బెడద లేకుండా చూడాలని కోరుతున్నారు.

# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విజయలక్ష్మి

కోదాడ, మేజర్ న్యూస్ : మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి అందరికీ స్పూర్తిగా నిలిచారు కోదాడ మండలం అడ్లూరు కాలనీకి చెందిన ఎర్రగొర్ల విజయలక్ష్మి. గురుకుల పీజీటీ, టీజీటీ, జేఎల్ మూడు ఉద్యోగాలు సాధించిన విజయలక్ష్మిని పలువురు అభినందించారు. భర్త పాశం రామాంజి సహకారంతో ఉద్యోగాలు సాధించినట్లు విజయలక్ష్మి వివరించారు.



# ఘనంగా బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని శివరామ క్షేత్ర ఆలయంలో బిజెపి నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం వచ్చే పార్లమెంటు ఎన్నికలో బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించాలని కోరుతు హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ ప్రధాని మోదీ ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్ గౌడ్, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ, మాజీ బిజెపి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య (బొబ్బిలి), బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి కమ్మంపాట్టి నరసింహ, దళిత మోర్చా నియోజకవర్గ కన్వీనర్ నీరుడు రాజారాం, సీనియర్ నాయకులు రావుల ఎల్లప్ప, బక్క భాస్కర్, దోటి శేఖర్, జక్కల కృష్ణ, యాదయ్య, ఏర్పుల నగేష్, పెర్లమండ్ల రాము, శివ, ఎం.డి సాజిద్, మునుగోటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి క్రీడా మైదానంలో భువనగిరి



పార్లమెంట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్-2లో భాగంగా శనివారం భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు, బీ ఎల్ ఆర్ ఫౌండేషన్ అధినేత బూరనర్సయ్యగౌడ్ జన్మదిన వేడులకను క్రీడా మైదాన ప్రాంగణంలో క్రీడాకారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోలోజు శ్రీధర్ బాబు, బిజెపి సీనియర్ నాయకులు ఆలె చిరంజీవి పాల్గొని కేక్‌కట్‌చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఉప్మాగుల నాగరాజు, రావుల సురేష్, బత్తుల రాజు, వర్కాల శివ, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి ఘన సన్మానం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డిని బార్ అసోసియేషన్ న్యాయవాది గాలి శ్రీనివాస్ నాయుడుతో పాటు పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఓరుగంటి శ్రీనివాసరెడ్డిని పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.



### ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు

# కోదండరామస్వామి ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్టా మహోత్సవాలు




కోదాడ, మేజర్ న్యూస్ : ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు కోదండరామస్వామి ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్టా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు నాగుబండి లక్ష్మయ్య, నాగుబండి రంగనాథ్‌లు తెలిపారు. 16న శోభాయాత్ర నుంచి ఉత్సవాలు ప్రారంభమై 20వ తేదీన దేవతామూర్తుల ప్రతిష్టతో వేడుకలు ముగుస్తాయన్నారు. 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నాగుబండి రాంమూర్తి నగర్‌లో హోమాలు నిర్వహించబడతాయన్నారు. ఆలయంలో జీవ ధ్వజ స్తంభాలను ప్రతిష్టకు సిద్ధం చేసినట్లు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం సలహాదారును కలిసిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు



కోదాడ, మేజర్ న్యూస్ : ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్ లో కలిశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘం నాయకులు బొజ్జ సూర్యనారాయణరెడ్డి, యాద రామకృష్ణ, శంకర్, శ్రీధర్‌రావు, పరమేశ్వర్, నారాయణ గౌడ్, రవీంద్రనాథ్, శ్రీనివాస్, భాస్కరరెడ్డి, జైపాల్ రెడ్డి, రామారావు, ఆదిత్య ప్రసాద్, అశోక్, గింజల రమణారెడ్డి, కుమార్ పాల్గొన్నారు.



# ఉరకలెత్తిన గంగమ్మ

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మంచి ఆలోచన నిండైన మనసుతో చేసే ప్రతి పనిలో విజయం ఉంటుంది దానిక ఉదాహరణ శనివారం ఎంపిపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు సైదులు చెట్టు బజారు నందు వేయించిన బోరులో గంగమ్మ ఉరకలెత్తింది.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి

మేళ్లచెరువు మేజర్ న్యూస్ః శనివారం నాడు టీఎంఆర్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ నియోజకవర్గంలో విలేకరుల సమావేశంలో వర్గీకరణపై పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని అదేవిధంగా పారిశుద్ధ కార్మికులను పర్మనెంట్‌చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఎమ్మార్పీయస్ రాష్ట్ర



నాయకునిగా నియోజకవర్గ ఇంచార్జ్‌గా చిలక భిక్షం మాదిగను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు పరశురాములు, జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి నాగరాజు, పెట్ట రామకృష్ణ, మచ్చ సందీప్, గుండెపంగు కిట్టయ్య మార్కపొడి ముక్కంటి పెట్ట సైదులు, ఎమ్మార్పీయస్ నాయకులు దేవప్పంగు ఆరోను తదితరులు పాల్గొన్నారు.

# లైటింగ్ ప్రభల స్థలాన్ని సందర్శించిన సిఐ, ఎస్సై





మేళ్లచెరువు మేజర్ న్యూస్ఃమహాశివరాత్రి జాతరలో భాగంగా ప్రభల గురించి సమావేశం సిఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వివిధ ప్రబల కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, అదేవిధంగా శనివారం నాడు మండల కేంద్రంలో మహాశివరాత్రి పండుగ జాతర సందర్భంగా లైటింగ్ ప్రభల స్థలాన్ని సందర్శించిన కోదాడ సిఐ రజిత, ఎస్సై పరమేష్, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాకునూరి భాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి పద్మ గోవింద రెడ్డి, ఎక్స్‌ఎంపిపి ఇరిగెల లక్ష్మీ, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శనివారం హైదరాబాదులోని సంక్షేమ భవన్‌లో ఉన్న సాంఘీక సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డి. ఉమాదేవికి ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి వనం రాజు ఆధ్వర్యంలో కళాశాల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్ఐ బృందం ఇచ్చిన వినతిపత్రంకు స్పందించిన అదనపు సంచాలకులు ఉమాదేవి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి వసతి గృహాలను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# శ్రీపాదరావు జయంతి వేడుకలు



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీలో శనివారం ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కీర్తిశేషులు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి కార్యక్రమం పురపాలక సంఘ హాలియ కార్యాలయం నందు జరుపబడినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.డి.మున్వర్ అలీ, కాంగ్రెస్ పార్టీ పురపాలక సంఘ ఫ్లోర్ లీడర్ 12వ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఎం.ఏ.రషీద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు



జయంతి వేడుకలు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం, జడ్పీటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, ఏపిఓ. పున్న వెంకటేశం, ఏపిఎం, రాంమోహన్, కార్యాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ ఎంపీడీవో కార్యలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు



84వ జయంతి వేడుకలను ఎంపీడీవో ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ రెడ్డి, ఏపీవో కర్ణాకర్, ఏపిఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** మాజీ స్పీకర్ దుద్దిల శ్రీపాదరావు జయంతి వేడుకల సందర్బంగా



,భువనగిరి మున్సిపాలిటి సమావేశం హల్‌లో అయన చిత్ర పటానికి భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ సందర్బంగా మాటలాడుతు మాజీ స్పీకర్ శ్రీపాదరావు అశయాలను రాబోయో తరాల వారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, భరత్,అధికారులు,సిబ్బంది పాల్గోన్నారు.

# చౌటుప్పల్ పట్టణం ఎమ్మెల్యే నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి

## మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః చౌటుప్పల్ పట్టణ కేంద్రం మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి సాధిస్తుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణ మున్సిపల్



కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో 4,5,6,15 వార్డులలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్యనరసింహ గౌడ్ అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చౌటుప్పల్ పట్టణఃలో మౌలిక సదుపాలయ కల్పనతో పాటు, పట్టణ వ్యాపకతంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీ, నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మండల ఇంచార్జీ పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహగౌడ్, పందుల రాజేష్, కేతరాజు అచ్చయ్య, బొజ్జ బుచ్చయ్య, ఉబ్బు వెంకటయ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎపీజీవిబిను నూతన భవనంలో ప్రారంభించిన ఆర్ఎం



మోత్కూర్ మేజర్ న్యూస్ ః నాగార్జునా గ్రామీణ బ్యాంక్‌గా ఆవిర్భవించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుగా నామకరణం చెంది ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న మోత్కూరు శాఖను శనివారం భువనగిరి రోడ్డులో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు ఎదురుగా నూతన భవనంలో రీజినల్ మేనేజర్ పి. సమత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ మేనేజర్ కెహెచ్ నాయక్, బ్రాంచ్ మేనజర్ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది, ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

## ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

## ట్రాఫిక్ సిఐ డానియల్ కుమార్

*నల్గొండ జిల్లా బ్యూరో*



మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్ప దని, ట్రాఫిక్ సిఐ డానియల్ కుమార్ హెచ్చరించారు. గత వారం రోజులుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని శనివారం 30 మందిని కోర్టులో హాజరు పరచగా అందులో 8 మందికి జైలు ఇందులో ఐదుగురు వ్యక్తులకు రెండు రోజుల జైలు, మిగిలిన ముగ్గురు వ్యక్తులకు ఒకరోజు జైలు, జరిమాన మిగిలిన 22 మంది వ్యక్తులకు జరిమాన విధించారని వివరించారు. మొత్తం 30 మందికి గాను 25,500 /- జరిమాన విధించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐతో పాటు, ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్ ప్రారంభం



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్ ను ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్, కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రకియ నిరంతర ప్రకీయ అన్నారు. మహా లక్ష్మీ,గృహ లక్ష్మీ ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు లు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను సరవణ చేసుకునేందుకు ఈ కౌంటర్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన చెన్నగోని అంజయ్ గౌడ్





చౌటుప్పల్ మేజర్ న్యూస్ః గతంలో ఉన్నటువంటి చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పలు అవినీతి కార్యక్రమాలకు పాల్పడడంతో అట్టి అవినీతిపై వైస్ చైర్మన్ అంజయ్యగౌడ్ డీసీకి ఫిర్యాదు చేయడంతో అవినీతి రుజువు కావడంతో చైర్మన్ పదవి నుండి చింతల దామోదర్ రెడ్డిని తొలగించి వైస్ చైర్మన్ అయిన చిన్నగోని అంజయ్య గౌడ్‌కి చైర్మన్ పూర్తి బాధ్యతలు అప్పగించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యలయంలో చౌటుప్పల మండల కేంద్రం సింగిల్ విండో చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పు భద్రయ్య, ఆకుల ఇంద్రసేన రెడ్డి, బోయ దేవెందర్, సుర్వి నరసింహ, రాజు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, బొబ్బిళ్ల మురళి, కొండూరు వెంకన్న, గుండు మల్లయ్య, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య





# నల్గొండ జిల్లా రెవిన్యూ అధికారిణిగా డి.రాజ్యలక్ష్మి

నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా రెవిన్యూ అధికారిణిగా నియమితులైన డి. రాజ్యలక్ష్మీ శనివారం డి ఆర్ఓగా బాధ్యతలను స్వీకరించారు. డిఆర్ఓగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజ్యలక్ష్మికి కలెక్టరేట్ ఏవో మోతిలాల్, విభాగాల అధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన డి ఆర్ ఓ రాజ్యలక్ష్మీ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అంద జేశారు.



# రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన హిమబిందు

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని కత్తాల్‌గూడెంకు చెందిన నందయ్య సార్ - కరుణల కుమార్తె వి.హిమబిందు గురుకుల ఫలితాల్లో జె.ఎల్. టి.జి.టి. రెండు ప్రభుత్వ ఉద్యోగాలు ఒకేసారి సాధించినందున కుటుంబ సభ్యులు, మేనమామలు పాలమూరి రాజమౌళి, గంగాధర స్వరాజ్, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్







డిండి, మేజర్‌న్యూస్ ; దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శనివారం డిండి మండల పరదిలో పర్యటించి అనేక గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా కందుకూర్ గ్రామంలో 5 లక్షల అబివృద్ధి నిదులతో నిర్మంచిన సిసి రోడ్డుపనులను ప్రాంబించారు. అనంతరం రహేమంతాపూర్, వావిల్‌కొల్, బ్రహ్మణపల్లి వరకు యస్‌డిఎప్ నిదులతో నిర్మంచ తలపెట్టిన రోడ్డు పనులకు, సింగరాజ్ పల్లి సిసి రోడ్డుపనులకు, తౌక్లాపూర్, సిసి రోడ్డు పనులకు శంకుస్తాపనుల చేపట్యారు. అనంతరం డిండి మండల కేంద్రంలో తెలుగు కాలనీలో పది లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్తాన చేశారు. గోనకొల్, ప్రతాప్‌నగర్, గోనబోయినపల్లిలో సిసి రోడ్డు పనులకు శంకుస్తానలు చేశారు. అలాగే జేత్యతండ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితి భవనంను ప్రాంబించారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాల్లో డిండి మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతు, అబివృద్దే ప్రదాన ద్యేయంగా కాంగ్రేస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, అందకు అనుగునంగా ప్రతి ప్రజా ప్రతినిది, అదికారులు జాగరుకతులై పనిచేయవలిసి వుందని అన్నారు. ప్రజలు ఎవరైన తమ సమస్యల పరిస్కారానికి తమ వద్దకు రావచ్చని తెలిపారు. తన శ్యాశక్తుల పరిస్కారం చేయుటకు అదిక ప్రాదాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయె పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల పూర్తి మద్దతు కాంగ్రేస్ పార్టికే వుందని అన్నారు. ఎన్నికల వేల కాంగ్రేస్ పార్టి ఇచ్చిన ఆరు గ్యారెంటి పథకాలు విడుతల వారిగా అములచేయటం ప్రజలు గమణించారని, ఒకటి రెండు వుంటే త్వరలో పూర్తిచేయగల ముఖ్యమంత్రి మనకు వున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన రావు, కాంగ్రేస్ బ్లాక్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర రావు, మండల పార్టి అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, కాంగ్రేస్ యూత్ నాయకురాలు జర్పుల లక్ష్మి, ఎమ్‌పిటిసి టి. శేఖర్ రెడ్డి, మండల నాయకులు యాదగిరి రావు, రామ్‌కిరన్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, దామోదర్ రావు, చంద్రా రెడ్డి,నల్లవెల్లి దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు వెంకటరమణ, బుచ్చిరెడ్డి, మైనోద్దిన్, మండల నాయకులు బోల్లే శైలేష్, వెంకటేశ్వర్లు, ఎమ్‌పిటిసి వెంకటయ్య, రాదిక,కాంగ్రేస్ మండల నాయకులు లక్పతి నాయక్, బద్యనాయక్, బద్దేల శ్రీనివాసులు, పోలం లక్ష్మన్, బీముడు, దినేష్, తదితరులు పాల్గోన్నారు.

# దుద్దిల్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



నల్గొండ రూరల్ మేజర్ న్యూస్ ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శ్రీపాద రావు జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై డి. శ్రీ పాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ శ్రీపాదరావు చేసిన సేవలు మరువలేనన్ని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర శాసనసభ స్పీకర్ స్థానాన్ని నిర్వహించిన గోప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, డిపీఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

## - ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు సంబంధించి గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల దరకాస్తులలో ఏవైనా తప్పులు ఉన్నా, దరఖాస్తు చేయని వారు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రజా పాలన సేవ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ బాణాల శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి దొడ్డి నరేష్, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి రవి, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ మేజర్ న్యూస్ః వరుస సెలవుల నేపథ్యంలో ఈ నెల 9న నిర్వహించాల్సిన జాతీయ లోక్‌అదాలత్‌ను ఈనెల 16 తేదీకి తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ అథారిటీ మార్పు చేసినట్లు జూనియర్ సివిల్ జడ్జ్ మహతి వైష్ణవి పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్వర కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం అని తెలిపారు. ఈ నెల 16న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎండిపోయిన పంటలను పరిశీలించడానికి వెంటనే కరువు బృందాలను ఏర్పాటు చేయాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎండిపోయిన పంటలను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కరువు బృందాలను నియమించి పరిశీలించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు తుమ్మల వీరారెడ్డి అధ్యక్షత నల్లగొండలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తక్షణం నాగార్జునసాగర్ ఎడిమ కాలువ, ఏఎమ్ఆర్‌పి కింద వేసిన పంటలను కాపాడడానికి కృష్ణాజలాలతో చెరువుల నింపడం ద్వారా పశుపక్షాలకు నీటి వసతి వస్తుందని చెప్పారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లాలో తాగునీటి కోసం గుర్తించిన చెరువులన్నింటిని నింపేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. వానాకాలం వేసిన పంటలలో యాసంగిలో 30 శాతం కూడా వరి పంట వేయలేదన్నారు. వేసిన వరి పంట కూడా ఎండిపోతుందని, ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో పండ్ల తోటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలను కాపాడుకోవడం కోసం గ్రామాలలో పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్న పడటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కరువు బృందాలను ఏర్పాటు చేసి పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నాగార్జునసాగర్ ఎడమ కాలువ, ఏఎమ్ఆర్‌పి కింద ఉన్న చెరువులను నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలతోపాటు తక్షణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా రైతులు రబీలో రైతుబంధు కోసం వేచి చూస్తున్నారని, రెండు లక్షల రుణమాఫీ కోసం కూడా ఎప్పుడు చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధరణిలో పేర్కొన్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలకు తెల్ల రేషన్ కార్డును ఉంటేనే వర్తింప చేస్తారని ప్రభుత్వం ప్రకటిస్తుంది కానీ లేని వారికి ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలని అన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వేసవి దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం మంచి నీటి సమస్య పంట నష్టం కరువు తదితర సమస్యలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరారెడ్డి, డబ్బికారి మల్లేశం, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, నాగార్జున, ప్రభావతి, లక్ష్మీనారాయణ, సయ్యద్ హాశం పాల్గొన్నారు.